క్లుప్తంగా

మహిళలను చంపితే ప్రశ్నించారా?

అశ్వాపురం: అమాయక గిరిజనులు, దళిత మహిళలను అత్యంత పాశవికంగా మావోయిస్టులు చంపితే ప్రశ్నించారా.. ఏమైనా నిజ నిర్ధారణ చేశారా అని పౌరహక్కుల సంఘం నాయకులను దళిత, ఆదివాసీ మహిళా సంఘం, దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ మహిళా నాయకులు ప్రశ్నించారు. ఈ మేరకు అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో అరెస్టైన పౌరహక్కుల సంఘం నాయకులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజనులు, దళిత మహిళలను దారుణంగా చంపుతూ.. రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్న మావోయిస్టులకు పౌరహక్కుల సంఘం నాయకులు మద్దతు ఇవ్వడం సరికాదన్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం


స్వామి వారి కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని శనివారం వైభవంగా జరిపించారు. స్వామి వారికి అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు ప్రసాదాచార్యులు స్వామి వారి కల్యాణాన్ని వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా జరిపించారు. స్వామి వారి కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

వ్యర్థాలను చెత్తబుట్టలోనే వేయాలి


ఎకో ఫ్రెండ్లీ బాస్కెట్ వద్ద తహసీల్దార్ రాఘవరెడ్డి

మణుగూరురూరల్: ఆస్పత్రి వ్యర్థాలను చెత్తబుట్టలోనే వేయాలని మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి ప్రైవేట్ ఆస్పత్రి నిర్వాహకులకు సూచించారు. పట్టణంలోని ఆస్పత్రుల ప్రాంతంలో ఆయన ఎకో ఫ్రెండ్లీ బాస్కెట్ (చెత్త బుట్ట)ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆస్పత్రుల లో వినియోగించే వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారవేయొద్దన్నారు. ప్రధానంలో వాగుల్లో అసలు వేయొద్దని సూచించారు. వ్యర్థాలను కేవలం ఏర్పాటు చేసి చెత్తబుట్టలో వేయాలని, మున్సిపాలిటీ పారిశుద్ధ్య వాహనం ద్వారా వాటిని డంపింగ్ యార్డ్‌కు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా నిబంధనను అతిక్రమించి వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ లీలావతి, రెవెన్యూ సిబ్బంది, ప్రైవేట్ ఆస్పత్రి నిర్వాహకులు పాల్గొన్నారు.

సబ్సిడీ పత్రాలు అందజేత


కరకగూడెంలో సబ్సిడీ పత్రాలు అందజేస్తున్న తహసీల్దార్, సిబ్బంది

కరకగూడెం: రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా అందజేస్తున్న గ్యాస్ సబ్సిడి ధ్రువపత్రాలను శనివారం కరకగూడెం తహసీల్దార్ నాగ ప్రసాద్ మండల కేంద్రంలోని పలువురు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకుని రావాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాస్‌లైన్ పార్టీలో చేరిక

చర్ల: మండలంలోని రాజయ్య కాలనీకి చెందిన 20 కుటుంబాల వారు శనివారం కాంగ్రెస్ పార్టీ నుంచి సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ పార్టీలో చేరి వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ప్రజాసమస్యలపై చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులమయ్యి కాంగ్రెస్ పార్టీ నుంచి మాస్‌లైన్ చేరినట్లు ప్రకటించారు. ఈ కార్యాక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ నాయకులు చెన్నం మోహన్, నర్సింహారావు, గ్రామస్తులు ఆంద్రెయ్య, బాయమ్మ పాల్గొన్నారు.

స్మెల్లు అదిరింది..!

- మార్కెట్లో పలు రకాల పర్‌ఫ్యూమ్‌లు లభ్యం
- మక్కువ చూపుతున్న కొనుగోలుదారులు
- ఎంత ఖర్చయినా తగ్గేదేలే..


వివిధ రకాల అత్తర్లు, పర్‌ఫ్యూమ్స్.


అమ్మకానికి సిద్ధంగా ఉన్న పర్‌ఫ్యూమ్ బాటిళ్లు..

సండే స్పెషల్

భద్రాచలంఅర్బన్: సుగంధ సౌందర్య సాధనాల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. వివిధ రకాల బ్రాండెడ్ పర్‌ఫ్యూమ్స్, డియోడరెంట్లు మార్కెట్లలో వెలుస్తున్నాయి. అన్ని వర్గాల వారు సుగంధ ద్రవ్యాల వైపు మక్కువ చూపడంతో కిరాణా షాపు నుంచి నుంచి మార్ట్ వరకు వీటిని విక్రయిస్తున్నారు. వినియోగదారులు వీటిని వినియోగిస్తూ పదిమందిలో ప్రత్యేకతను చాటుతున్నారు. దేశీయ, విదేశీయ పర్‌ఫ్యూమ్స్‌కు పెరుగుతున్న ఆదరణపై సండే స్పెషల్..

పరిమళాల గుబాళింపు..

ఫంక్షన్లు, పండుగల రోజుల్లో వినియోగించే అత్తర్లు, సెంట్లు, పర్‌ఫ్యూమ్స్ ఇప్పుడు అన్ని రోజుల్లోనూ గుబాళిస్తున్నాయి. కళాశాలల విద్యార్థులు, యువత, ఉద్యోగులు అన్నివర్గాల వారు సుగంధ పరిమళాలపై మక్కువ చూపుతున్నారు. వీటికోసం ఎంత ఖర్చుకైనా వెనుకాడడం లేదు. వివిధ బ్రాండెడ్ కంపెనీలు ఆకట్టుకునే విధంగా యాడ్స్ రూపొందిస్తుండటంతో యువత వాటితో ప్రభావితం అవుతున్నాయి. భద్రాచలం పట్టణంలో దేశీయ సెంట్లు, ఆత్తర్లు, సంప్రదాయ సుగంధ ద్రవ్యాలతో పాటు అంతర్జాతీయ బ్రాండ్ల పర్‌ఫ్యూమ్స్, బాడీ స్ప్రేలు లభిస్తున్నాయి.

దేశీయ ఉత్పత్తులకూ క్రేజ్..

శుభకార్యాలు, దైవకార్యాల్లో సుగంధ పరిమళాలను వినియోగించడం పరిపాటే. ఈ క్రమంలోనే సెంట్లు, అత్తర్లు వాడటం దేశ ప్రజల్లో ఆనవాయితీగా ఉంది. ముస్లింలు అత్తర్లను తప్పక వినియోగిస్తారు. హిందువులు గంధంతో పాటు దేశీయంగా తయారైన వివిధ రకాల సెంట్లు వాడుతారు. ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టు దేశీయ సెంట్లు, అత్తర్లలో భాకర్, ఫంటాసియా, జాస్మిన్, పాయిజన్, మ్యాక్సి, హోప్, బ్రూట్, మస్క్.. థానా, ఫిరోజ్, జిల్, మ్యాగ్నెట్, రోజ్, గులాబ్, సాండల్ తదితర రకాలున్నాయి. రూ.60 మొదలకొని రూ.వేల ధరల్లో దొరుకుతున్నాయి.

బ్రాండెడ్ పర్‌ఫ్యూమ్స్..

యువతీ, యువకులను ఆకట్టుకునేందుకు కంపెనీలు పోటీ పడుతున్నాయి. ప్రస్తుతం పట్టణంలో ప్రఖ్యాత అంతర్జాతీయ బ్రాండ్లు లభిస్తున్నాయి. గుడ్మార్నింగ్. సీక్రెట్, డైపాగ్, యాడ్లో, వైల్డ్ స్టోన్, జాజ్, స్వీట్ హార్ట్, స్పెకర్, సంతూర్, ఎనర్జీ, థౌజెండ్, కేఎస్, పార్క్ ఎవెన్యూ, ఆక్సీ లెజెండర్, డెనీవర్, ఓజోన్, సెయింట్ జోన్, డీవోచ్, ఆర్సీ, అడిదాస్, రీబాక్, పోలో, పింక్, బెర్రీ, ఎక్సా, ఈవా పలు రక రకాల మార్కెట్లో అందు బాటులో ఉన్నాయి. ఫ్లేవర్‌ను బట్టి రూ.150 నుంచి రూ.2వేల వరకు ఉంటాయి. ఒక్కో కంపెనీ అనేక రకాల ఫ్లేవర్లను విడుదల చేస్తోంది.

రెగ్యులర్‌గా వాడుతా...



నేను బయటకి వెళ్లేటప్పుడు రెగ్యులర్‌గా స్ప్రే చేసుకుంటా. రోజంతా ఫ్రెష్ ఉంటుంది. ముఖ్యంగా పెళ్లిళ్ల సమయంలో తప్పనిసరిగా వాడుతా. కేవలం సువాసనలకే కాకుండా మరింత గౌరవం కోసం వాడుతున్నారు.

– శివ, భద్రాచలం

వేసవిలోనే అమ్మకాలు ఎక్కువ..



పర్‌ఫ్యూమ్స్ యువత ఎక్కువగా వినియోగిస్తున్నారు. అయితే ఇప్పుడున్న అమ్మకాల కంటే వేసవిలో వీటి వినియోగం పెరిగింది. దేశీయ సెంట్లు కూడా అమ్ముడు పోతున్నాయి.

– నాగరాజు,
కేఎస్ఆర్ మార్ట్ నిర్వాహకుడు, భద్రాచలం

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే


పీసీసీ అధ్యక్షుడితో ఎమ్మెల్యే జారే, నాయకులు

అశ్వారావుపేటరూరల్: పీసీసీ నూతన అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడిని కలిసి పుష్ప గుచ్ఛాలు, జ్ఞాపికలను అందించారు. ఎమ్మెల్యేతోపాటు స్థానిక నాయకులు బండి చెన్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ మిండా హరి, ఆకుల శ్రీను ఉన్నారు.

నిమ్మలగూడెంలో వైద్యశిబిరం


స్థానికులను పరీక్షిస్తున్న డాక్టర్ సుభాష్

దుమ్ముగూడెం: మండలంలోని నర్సాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిదిలోని నిమ్మలగూడెం గ్రామంలో డాక్టర్ సుభాష్ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జ్వర పీడితులని పరీక్షించి మందులను అందచేశారు. అనంతరం ఇంటింటికి సర్వే, డ్రైడే నిర్వహించారు. డ్రైడేలో భాగంగా దోమల లార్వా ఉన్న నిలువ నీరు గుర్తించి తొలగించారు. అలాగే గర్భిణులను పరీక్షించి తగు సూచనలు అందచేశారు. ఈ శిబిరంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం


బూర్గంపాడు: రామచంద్రరావుకు ఆర్థికసాయం అందిస్తున్న కార్మికులు

మణుగూరురూరల్: ఇటీవల ఆర్టీసీ బస్ ఢీకొని తీవ్రంగా గాయపడిన పట్టణానికి చెందిన షేక్ అహ్మద్ అనే దివ్యాంగుడికి శస్త్ర చికిత్స కోసం జమాతే ఇస్లామి హింద్ సంస్థ ఆర్థిక సాయమందించింది. సంస్థ మండలశాఖ అధ్యక్షులు జనాబ్ అబ్దుల్ రహీం బండారుగూడెం, ఈవీ కాలనీ జమాతే సభ్యులు, కార్యకర్తలు, మహిళా విభాగం, సింగరేణి ఉద్యోగుల ద్వారా విరాళాలుగా సేకరించిన రూ.35వేలను శనివారం వైద్యఖర్చుల నిమిత్తం బాధితుడి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మౌలాలి, నిజాముద్దీన్, నసీమ్ అహ్మద్, మల్సూరు, సయ్యద్ ఉమర్, చాంద్‌పాషా, కుతుబుద్దీన్, మహమ్మద్ రఫీ, హిసాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


తోటి కార్మికుల సాయం..

బూర్గంపాడు: ఐటీసీ పీఎస్‌పీడీ పరిశ్రమలోని ఎన్ఎస్ఎఫ్‌టీ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడు రామచంద్రరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా.. తోటి కార్మికులు అతనికి ఆర్థికసాయమందించి ఔదార్యం చాటుకున్నారు. ఎన్ఎస్ఎఫ్‌టీ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న మేనేజర్లు, పర్మినెంట్ కార్మికులు, బదిలీ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు అందరు కలసి రూ.30వేలు జమచేసి శనివారం ఆర్థిక సాయమందించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ హెడ్ శేషగిరిరావు, ఉమా, సాంబారెడ్డి, నగేష్, చంద్రశేఖర్‌రెడ్డి, నరేష్, రాజశేఖర్‌రెడ్డి, వేణు, లెనిన్, రాజశేఖర్, రామకృష్ణ, శంకర్, సుమిత్, శ్రీను, నర్సింహారావు, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

చండ్రుగొండ: గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ గంజి స్వప్న నిర్వాహకులకు శనివారం ఓ ప్రకటనలో సూచించారు. నిమజ్జన కార్యక్రమంలో డీజే సౌండ్ సిస్టం పెట్టకూడదని నిర్వాహకులకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించొద్దని, లేదంటే వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఆహ్లాదం కాదు.. ఆవేదన


క్లస్టర్ భవనాన్ని కప్పేసిన పిచ్చి మొక్కలు, తీగలు

అశ్వారావుపేటరూరల్: ఈ ఫొటో చూసి.. ఆకుపచ్చాని తీగలతో ఎంతో ఆహ్లాదకరంగా ఉందని అనుకుంటే పొరపాటే. ఈ ఆహ్లాదం వెనుక ఓ ప్రభుత్వ భవన ఆవేదన ఉంది. అశ్వారావుపేటలో ఐదేళ్ల క్రితం వైద్య ఆరోగ్య శాఖలో క్లస్టర్ విభాగాన్ని ఏర్పాటు చేసి, ఈ విభాగానికి ఓ భవనాన్ని ఆర్భాటంగా నిర్మించారు. ఆ తర్వాత ఈ భవనం నుంచే క్లస్టర్ కార్యకలాపాలు మూడేళ్లపాటు సాగాయి. క్లస్టర్ వైద్యాధికారితోపాటు, సిబ్బందితో కళకళలాడేది. అనంతరం వైద్య శాఖలో క్లస్టర్ వ్యవస్థను రద్దు చేయడంతో ఆ నాటి నుంచి ఈ భవనం మూత పడింది. దీంతో ఈ భవనం వైపు కన్నెత్తి చూసే వారే లేకపోవడంతో ఇలా పిచ్చి మొక్కలు, తీగ చెట్లతో భవనమే కనుమరుగైంది.

సింగరేణి ఆస్తులను పరిరక్షించాలి


ఓసీ–2లో అధికారులతో మాట్లాడుతున్న సెక్యూరిటీ జీఎం

మణుగూరుటౌన్: సింగరేణి ఆస్తుల పరిరక్షణలో నిత్యం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ జీఎం కె.శ్రీనివాసరావు అన్నారు. శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించిన ఆయన ఇన్‌చార్జి జీఎం లక్ష్మీపతిగౌడ్‌తో కలిసి ఓసీ–2 మైన్‌ను సందర్శించారు. అనంతరం సెక్యూరిటీ విభాగం సిబ్బందితో సమావేశమై ఏరియాలో ఆస్తుల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ సిబ్బంది, ఏరియా అధికారులు వేర్వేరుగా సెక్యూరిటీ జీఎంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్, శ్రీనివాసచారి, రాంబాబు, వెంకట్రావ్, శ్రీనివాస మూర్తి, అనురాధ, శ్రీనివాసరావు, వేణు మాధవ్, కట్ల శ్రీనివాస్, బాబుల్ రాజు, రాజనర్సు, జమ్మేదారు రాములు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాల్లో పూజలు


అశ్వారావుపేట: అన్నదానంలో పాల్గొన్న స్థానికులు


అన్నపురెడ్డిపల్లి: గణేష్ మండపం వద్ద అన్నదానం చేస్తున్న దృశ్యం

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని గణేష్ నవరాత్రులు పురస్కరించుకొని శనివారం గణేష్ మండపాల్లో గణనాథులకు భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద అన్నదానం నిర్వహించారు.

అన్నదాన కార్యక్రమాన్ని బాలాజీ ఆలయ మాజీ చైర్మన్ వనమా గాంధీ ప్రారంభించారు. కార్యక్రమంలో దోసపాటి రాంబాబు, కమిటీ సభ్యులు కల్లోజి నర్సింహారావు, యాదాల జమలయ్య, కల్లోజి రాంబాబు, నీలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం..

అశ్వారావుపేట: గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అశ్వారావుపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శనివారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, స్థానికులు, ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నియమాలను పాటించాలి

ములకలపల్లి: మానవ జీవితం సుఖశాంతులతో సాగాలంటే దైవం నిర్దేశించిన కట్టుబాట్లను, నియమాలను ఖచ్చితంగా పాటించాలని జమాతే ఇస్లామీ హింద్ (జేఐహెచ్) తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి నయీముద్దీన్ అహ్మద్ అన్నారు. మండలపరిధిలోని జగన్నాథపురంలో ఎండి.ఉస్మాన్‌ఖాన్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. నేటి యాంత్రిక జీవనంలో మానవులు విలువలను విస్మరించి, ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని అన్నారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఫారూఖ్ యజ్దానీ, సహాయ కార్యదర్శి తాజుద్దీన్, మహిళా అధ్యక్షురాలు పర్వీన్ ముస్తాఫా, జరీనా, ఫర్హానా, తస్లీం, రహీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

ముంపు బాధితులకు వితరణ


కిట్లు పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు

మణుగూరుటౌన్: హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మణుగూరులోని కిన్నెర కల్యాణ మండపంలో వరద ముంపు బాధితులకు శనివారం 300 కుటుంబాలకు నిత్యావసర కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఐఐఎంసీ కళాశాల చైర్మన్ రఘువీర్, ఎన్ఎస్ఎస్ యూనిట్–2 ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణ, ఎన్‌సీసీ ఆఫీసర్ వసంత్, హైదరాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సరాబు లక్ష్మణ్ గుప్తాలు బాధితులకు కిట్లు అందజేసి మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మణుగూరులోని పలు ప్రాంతాలు ముంపునకు గురై ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని అలాంటి వారి ఇబ్బందులు తీర్చలేనివన్నారు. మణుగూరు ఆర్యవైశ్య సంఘం విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెనేజ్‌మెంట్ అండ్ కామర్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో రూ.6లక్షల విలువైన 20 రకాలతో కూడిన 300 నిత్యావసర కిట్లను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమానికి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చిత్తలూరి రమేశ్ బాబు అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దారా రమేశ్, మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేశ్, జిల్లా కోశాధికారి సీమకుర్తి తాతా శ్రీనివాసరావు, పెండ్యాల విజయభాస్కర్, దారా నగేశ్, పల్లెర్ల చంద్రశేఖర్, కత్తిరాము, బండారు నర్సింహారావు, దింటకుర్తి బ్రహ్మయ్య, సముద్రాల కృష్ణమూర్తి, సుగ్గల భాను, దోసపాటి ధర్మయ్య, కేస రాజేంద్ర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

సీతారాం మృతి తీరనిలోటు

భద్రాచలంఅర్బన్: సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, ఏ.జె.రమేష్ అన్నారు. సీపీఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సీతారాం ఏచూరి సంతాప సభలో వారు మాట్లాడారు. దేశ రాజకీయాల్లో సెక్యులరిజాన్ని కాపాడేందుకు విశేష కృషి చేసిన.. ఆయన బడుగు బలహీన వర్గాల అజెండాను రాజకీయ అజెండాగా మార్చారని తెలిపారు. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పించగా వివిధ పార్టీల నాయకులు, అసోసియేషన్ల బాధ్యులు ఎం.బీ.నర్సారెడ్డి, తిప్పన సిద్దులు, ఎలమంచి రవికుమార్, రావులపల్లి రవికుమార్, అరికెళ్ల తిరుపతిరావు, టి.వెంకటేశ్వరరావు, కొడాలి శ్రీనివాస్, ఏ.సునీల్ కుమార్, రామలింగేశ్వరరావు, ఎం.వీ.ప్రసాద్ రావు, పల్లంటి దేశప్ప, ముర్ల రమేష్, సాయిసూర్య తదితరులు మాట్లాడారు.

దుమ్ముగూడెం: దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తనదైన శైలిలో పోరాటాలకు రూపకల్పన చేసిన నాయకుడు సీతారామ్ ఏచూరి అని, ఆయన మరణం చాలా దురదృష్టకరమని సీపీఎం సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో, పడిగ పాటి నరేందర్ రెడ్డి అధ్యక్షతన సీతారాం ఏచూరి సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కారం పుల్లయ్య, బొల్లి సూర్యచంద్రరావు, ఎర్రం మల్లారెడ్డి, అనుముల సీతారామరెడ్డి,అంబటి శ్రీనివాసరెడ్డి, అంబటి కృష్ణారెడ్డి, బూసిపూడి ఈశ్వర్ రెడ్డి, యాస శ్రీనివాస్ రెడ్డి, బూసిపూడి వాసుదేవ రెడ్డి, బిల్లా ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: అనారోగ్యంతో కన్నుమూసిన సీపీఎం పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి సంతాప సభను సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం మండలపల్లిలోని సుందరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ.. ఏచూరి కార్మిక, కర్షిక సమస్యలపై అనేక పోరాటాలు చేసిన గొప్ప నేతని కొనియాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కొప్పుల శ్రీను, జయ, శ్రీదేవి, మంగ, దొడ్డ లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: సీతారాం ఏచూరి మృతితో ప్రశ్నించే గొంతు మూగబోయిందని పలు పార్టీలు, సంఘాల నాయకులు అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి గొప్ప పార్లమెంటిరియన్ అని జాతీయ రాజకీయాలలో పెను మార్పులు సంస్కరణలు కోరుకున్నారని ఆయన మృతి జాతీయ రాజకీయాలలో తీరని లోటన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏజే రమేష్, గద్దల శ్రీనివాసరావు, కొప్పుల పద్మ, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చండ్రుగొండ: దివంగత సీపీఎం అగ్రనేత సీతారం ఏచూరికి ఆ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళి అర్పించారు. ప్రధాన సెంటర్‌లోని జాతీయ రహదారిపై ఏచూరి ఫ్లెక్సీని ఏర్పాటు చేసి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అవులూరి రామిరెడ్డి, పెద్దిని వేణు, విప్పర్ల వెంకటేశ్వర్లు, రాయి రాజా, ఆర్ వెంకటాచారి, నాగుల్‌మీరా, ఎస్‌కె.జైతూన్ బేగం, అబ్దుల్ రహెమాన్ పాల్గొన్నారు.

అశ్వారావుపేట: సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి అశ్వారావుపేటకు చెందిన సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య శనివారం ఢిల్లీలో నివాళులర్పించారు. ఆయనతోపాటు జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఉన్నారు.


అశ్వారావుపేట: ఏచూరి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న పుల్లయ్య


చండ్రుగొండ: ప్రధాన సెంటర్‌లో ఏచూరి ఫ్లెక్సీ ఎదుట సీపీఎం నాయకుల నివాళి..


భద్రాచలంఅర్బన్: సీతారాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు